
# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆసరా

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**చేవెళ్ళ, డిసెంబరు 2, ప్రభాతవార్త** చేవెళ్ల మండలం అలూరు గ్రామ స్టేజి సమీపంలో కూరగాయలు అమ్ముకుంటున్న వారిపైకి లారీ దూసుకెళ్లిన ప్రమాదంలో మృతి చేందిన కుటుంబాలను ప్రభుత్వం అదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం జరగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అదికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం అసుపత్రికి తరలించి,చికిత్సలు చేయించాలి సంబందిత అధికారులను అదేశించారు. లారీ దూసుకువచ్చిన ప్రమాదంలో ముగ్గురు మృతి చేందడం తీవ్రంగా కలిచివేసిందని, మృతులకుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు.రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల అదికారుల తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని అదేశించారు.



## రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

## వార్త

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు : సబ్ కలెక్టర్



**కొడంగల్,డిసెంబర్ 2ప్రభాతవార్త** ప్రభుత్వ మద్దతు ధరతో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఐకేపీ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన ్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అక్కడే రైతుల దగ్గర సమస ్యలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం వడ్లు కొనుగోలు చేస్తున్న పరికరాలను పద్దతులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం అక్కడి నుంచి మండల పరిధిలోని పెద్దనందిగామలో పీఏసీఎస్ అద్వర్యంలో కొనసాగుతున్న ధాన ్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.సబ్ కలెక్టర్ వెంట కొడంగల్ తహశీల్దార్ విజయ్‌కుమార్,ఐకేపీ,పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

- మృతదేహాలను పరిశీలించిన నాయకులు
- మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ హోంమంత్రి సబితారెడ్డి
- పొట్టకూటి కోస్తం వెళ్లి ప్రాణాలు వదిలిన చిరు వ్యాపారులు
- శోక సముద్రంలో మునిగిన అలూరు ప్రాంతం



చేవెళ్ల అసుపత్రిలో మృతదేహాలను పరిశీలించిన మాజీ మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ళ, డిసెంబరు 2, ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అలూరు స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఆప్రాంత వాసులందరినీ కలిచివేసింది. ప్రమాదంలో ముగ్గురు మృతి చేందిగా మరోకరు అసుపత్రిలో మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలైన వారిని పలువురు నేతలు పరమర్శించారు. చేవెళ్ల ప్రభుత్వకి ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి తరలివచ్చారు. మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ హోంమంత్రి సబితారెడ్డి పరామర్శించారు. అసుపత్రిలో గల మృత దేహలను చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం, చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డిలు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అతివేగంగా లారీ కూరగాయాల వ్యాపారులపైకి రావడంతో అక్కడ ఉన్న వారు పరారయ్యరు. లారీలో చెట్టు మద్యలో చిక్కుకున్న మృత దేహలను బయటకి తీశారు. తీవ్రంగా గాయడ్డ వారిని అసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి వికారాబాద్ వైపుకు వెళ్తున్న లారీ అతివేగంగా వెళ్తు చేవెళ్ల ఆలూరు స్టేజీ సమీపంలో కూరగాయాలు అమ్ముతున్న కురగాయాల వ్యాపారులపైకి దూసుకువెళ్లింది. ఒక్కసారి లారీ అతివేగంగా వచ్చి కూరగాయల వ్యాపారులపై నుండి చెట్టుకు డీ కోట్టింది. లారీ అతివేంగా డీ కోట్టడంతో చెట్టు పూర్తిగా నెలమట్టమైంది. లారీ వారిపైనుండి దుసుకుపోవడంతో అక్కడిక్కడే ముగ్గురు ఆలూరు గ్రామానికి చేందిన నక్కలపల్లి రాములు,దామరిగిద్ద క్రిష్ణా,నాంచేరికి చేందిన శ్యామల సుజాతలు మృతి చేందగా చేందారు. అసుపత్రిలో చికిత్స పోందుతూ మరో వ్యక్తి జమీల్ మృతి చేందారు. అలూరుకు చేందిన రెణుకా, శ్యామల బాలమణీ,లారీ డ్రైవర్ అమీర్,ఫాంహౌజ్ నిర్వహకుడి మల్యాద్రిలకు తీవ్రగాయయ్యాయి.మెరుగైన చికిత్స కోసం నగరంలోని అసుపత్రికి తరలించారు.చెట్టులో ఇరుక్కున్న లారీని జెసిబిల సహయంతో భయటకు తీశారు. లారీ డ్రైవర్‌కూడా లారీ ముందుభాగంలో ఇరుక్కునిపోయాడు. కురగాయాల వ్యాపారులపైకి లారీ దుసుకెళ్లడంతో అలూరు ప్రాంతం శోక సముద్రంలో మునిగింది.మృత దేహాలను చూసి బందువుల రోదన ప్రతి ఒక్కరిని కలిచి వేసింది. పొట్టకూటి కోసం వెళ్లిన వారు కానరాని లోకాని వెళ్లారంటూ బందువుల రోదన అరణ్యరోదనగా మారింది. అరుపులు ఏడుపులతో అలూరు స్టేజీ. చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రి ప్రాంతం మొత్తం బాధితుల కుటుంబాలతో నిండిపోయింది.



ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న దివ్యాంగులు

# దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త) :** రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్‌ను ఆరు వేల రూపాయలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు మఠం శశిధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, శ్రీను, జైస్వరాజ్, మార్ల ఆంజనేయులు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆర్డీవో సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.6 వేల పెన్షన్‌ను కాలయాపన చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం 2011 నుండి వికలాంగులకు మూడు వందల రూపాయల పెన్షన్‌ను ఇస్తుందని, ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్‌ను మూడు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులకు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిపికేషన్ విడుదల చేయాలని, ప్రైవేటు సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, వికలాంగుల క్రీడల కోసం ప్రత్యేక పాలసీని ప్రకటించాలని, వికలాంగుల విద్యాభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పీడీ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య, రమేష్, సుగుణయ్య, షహీన్, గౌసియా బేగం, సంతోష, సయతి, కుసుమ, యాదయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో నిషేధిత భూములను జాబితా నుండి తొలగించండి

### కలెక్టర్‌కు హాజీపల్లి గ్రామ రైతుల విజ్ఞప్తి

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త) :** ధరణి పోర్టల్‌లోని నిషేధిత అసైన్డ్ భూముల జాబితా నుండి పట్టా భూములను తొలగించాలని, బాధిత రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి జారీ చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామస్థులు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని సోమవారం కలిశారు. ధరణి పోర్టల్‌లో పొరపాటున నిషేధిత భూములుగా వర్గీకరించబడిన కొన్ని హాజీపల్లి గ్రామ రైతుల భూములకు సంబంధించిన సమస్యలను కాంగ్రెస్ నాయకుడు సింగారం సుదర్శన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములు వాస్తవానికి స్పష్టమైన, చట్టబద్ధమైన పట్టా భూములని, టెక్నికల్ తప్పుల కారణంగా నిషేధిత భూముల కేటగిరి కింద తప్పుగా గుర్తించబడ్డాయని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ద్వారా సిఫార్సు లేఖను కలెక్టర్‌కు అందజేశారు. ఈ తప్పుడు వర్గీకరణ కారణంగా సంబంధిత రైతులను అసౌకర్యానికి గురిచేసిందని, భూమిపై వారి హక్కులను ప్రభావితం చేస్తుందని, చట్టపరమైన పరిపాలనా సమస్యలను కలిగిస్తుందని ఎమ్మెల్యే సిఫార్సు లేఖలో స్పష్టం చేశారు. నష్టపోయిన భూములు చట్టబద్దంగా రైతులకు చెందినవని, గతంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఈ భూములకు పాసు పుస్తకాలు జారీ చేశారని, అయితే క్లరికల్ పొరపాటు వల్ల ఇప్పుడు ధరణి పోర్టల్‌లో నిషిద్ధ భూముల కింద దర్శనమివ్వడం సరికాదన్నారు. ఈ భూములను నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి ధరణిలో అవసరమైన సవరణలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పందిస్తూ షాద్‌నగర్ ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారని, ఈ సమస్యపై మూడు రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు.



రాయిని పెట్టి పత్తిని తూకం వేస్తున్న దృశ్యం

# పత్తి తూకాల్లో మోసం

### పట్టించుకునేవారు కరువు.. నిలువుదోపిడి చేస్తున్న దళారీలు

**మాడ్గుల, డిసెంబర్ 02,ప్రభాతవార్త :** ఆరుగాలం రైతన్నలు కష్టపడి పండించిన పత్తి పంట తీరా చేతికి వచ్చే సమయంలో మధ్య దళారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ పత్తిరైతును నిలువుదోపిడి చేస్తున్నారు. గత కొద్దిరోజుల కిందటే పత్తి కొనుగోళ్ళకు సంబంధించి ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోళ్ళు చేస్తున్నప్పటికి వాహనాల కొరత, దూరభారంతో చాలమంది రైతులు దళారీలకు తమ పత్తిని విక్రయిస్తున్నారు. దీంతో దళారీలు పత్తిని ఐఎస్ఐ మార్క్ కలిగిన తూనికలతో కాకుండ రాళ్ళతో తూకం వేస్తూ అడ్డగోలుగా రైతులను దోచుకుంటున్నారు.మాడ్గుల మండలం ఇర్విన్ లో ఓ పత్తి వ్యాపారీ గత కొన్ని రోజులనుండి ఈ తతంగాన్ని బాహాటంగానే జరుపుతున్నా ..తూనికలు, కొలతల శాఖ అధికారులు గాని, మండల వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తొన్నది.ఇప్పటికైనా తూనికలు, కొలతల శాఖ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి దళారీల నుండి పత్తిరైతులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్...!

- కలకొండలో ప్రభుత్వ భూమి అక్రమణ
- ప్రభుత్వ భూమిలోనే వెంచర్ ముఖద్వారం..?
- తూతూ మంత్రంగా చర్యలు





రియల్ ఎస్టేట్ కంపెనీ ఏర్పాటు చేసిన బోర్డ్

**మాడ్గుల, డిసెంబర్ 02,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని కలకొండ శివారులో ఆమనగల్లు చారకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మోంట్ క్రాఫ్ట్ వెంచర్ లో చెరువు కట్ట ధ్వంసం తో పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలకొండ రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 210,211,212,219,220,222లలో సుమారు 30 ఎకరాలలో ఈ వెంచర్ ను ఏర్పాటు చేశారు. కాగా సర్వేనెంబర్ 222 ను ఆనుకొని ఉన్న సర్వేనబర్ 230లో ప్రభుత్వ భూమి ఉంది. ఆమనగల్లు చారకొండ ప్రధాన రహదారిపై ఉన్న ఈ వెంచర్ లోనికి వెళ్లడానికి వెంచర్ యాజమాన్యం గత ప్రభుత్వ పెద్దల సహకారంతో రెవెన్యూ అధికారులను లోబర్చుకొని సర్వేనెంబర్ 230 లోని ప్రభుత్వ భూమిని కొంత భాగాన్ని ఆక్రమించుకొని వెంచర్ ప్రధాన ముఖ ద్వారం నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వెంచర్ నిర్వాహకులు వారి సొంత లాభాపేక్షతో చెరువు కట్టను ధ్వంసం చేయడంతో పాటు చెరువు అలుగు, ముఖద్వారం ముందు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటుంటే ప్రభుత్వ ఆస్తులను రక్షించవలసిన అధికార యంత్రాంగం వెంచర్ నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వెంచర్ లో జరుగుతున్న కుంట కట్ట ధ్వంసం, అలుగు ఆక్రమణ విషయం పై గత నెల 27న వార్త దినపత్రికలో "జలవనులపై రియాల్ నజర్ "అనే శీర్షిక ప్రచురితమైన వార్తకు మం డల రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించారు. తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి గత వారం లో వెంచర్ ని పరిశీలించారు. అయి నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనక ముందు కాలంలో మతులాబ్ ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



గ్రామ నక్ష

# వీఆర్‌ఏ వారసులకు నియామక ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వీఆర్‌ఏ వారసులు

**వికారాబాద్,డిసెంబర్ 02, ప్రభాతవార్త:** 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏ ల వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు, వీఆర్ఏ వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏ లకు కారుణ్య నియామకాలు చేపట్టేందుకు 81, 85 జీవోను జారీ చేసి 16,758 మంది వీఆర్ఏ లకు వారసత్వ ఉద్యోగాలను వారి అర్హతను బట్టి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఇట్టి జీవో పై కోర్టు స్టే విధించడంతో కారుణ్య నియామకాలు చేపట్టలేదని గుర్తు చేశారు. 2023 లో హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వుల ప్రకారం జీవో 81 పై స్టే ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. కోర్టు స్టే ఎత్తివేసినా..ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి నియామకాలు చేపట్టలేదని పేర్కొన్నారు. దీంతో 61 సంవత్సరాలు పై బడిన వయస్సు గల వారు రాష్ట్ర వ్యాప్తంగా 3,797 మంది ఉన్నారని, వయస్సుకు మించి ఆయా కార్యాలయాల్లో సేవలు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వయస్సును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,797 మంది వీఆర్ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ నియామక ఉత్తర్వులు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వీఆర్ఏ లు, వారి వారసులు తీవ్ర మనోవేధనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు వెంటనే జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బంటు అంజిలయ్య, జనార్ధన్, శ్రీనివాస్, తలారి వెంకటయ్య, బాలయ్య, కృష్ణ,సంగమేశ్వర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కోసం మెరుగైన సదుపాయాలు

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్యం కోసం వైద్య, విద్యలో సేవలు అందించటానికి మెరుగైన మౌళిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాలో ప్రజాపాలన-విజయోత్సవాలలో భాగంగ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆన్‌లైన్‌లో ప్రారంభించినందున జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి,పలువురు పాల్గొన్నారు. 2024నుంచి ప్రారంభం అవుతున్న పారామెడికల్ కోర్సులు, డిప్లోమా కోర్సులు డిఇసిజి, డిఎంఎస్టిలను కూడ ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ప్రభుత్వ వైద్య కళాశాల,ఆసుపత్రి ప్రాంగణంలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగ ఏర్పాటు చేసిన మైత్రి క్లినిక్‌లను కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం వైద్య విద్య మౌళిక సదుపాయాలను మెరుగు పర్చటానికి కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల స్థాపన, కొత్తగా పారామెడికల్ కోర్సుల ప్రారంభంతో యువతకు శిక్షణ, ఆరోగ్యసేవలు అందించటానికి దోహదపడనున్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఇసిఐఎల్ చౌరస్తా వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజ్ (కుత్బుల్లాపూర్) ప్రాంగణంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శోభారాణి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.సంపూర్ణ, వైస్‌ప్రిన్సిపల్ డి.జయంతి, సిబ్బంది, మెడికల్, నర్సింగ్ కళాశాలల వారు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుంచి అందిన 72దరఖాస్తులు

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 72ధరఖాస్తులు ప్రజావాణిలో అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను ఆన్‌లైన్ అప్లికేషన్స్ సంఖ్యను వివరిస్తూ వాటిని పెండింగ్‌లో పెట్టకుండ తక్షణమే జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ రిలే నిరాహారదీక్షలు ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

పేదల సమస్యల పరిష్కారం కోసం, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ వారు రిలే నిరహారదీక్షలు ప్రారంభించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం గేట్ ముందు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రిలే నిరహారదీక్షలు రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ప్రారంభించారు. పేద,మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బిసి, ఈబిసి, ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, ఇళ్ల స్థలాలు, భూమి కేటాయింపుల సాధన కోసం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రిలే నిరహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగ జిల్లా కన్వీనర్ జి.సురేశ్ మాట్లాడుతూ పేద వర్గాలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, యువతకు ఉపాధి కల్పించాలని, పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు ధర్మసమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఐదు రోజుల పాటు



కలెక్టరేట్ ముందు ధర్మసమాజ్ పార్టీ నాయకులు రిలే నిరహారదీక్షలు ప్రారంభించిన దృశ్యం



## మాది చేతుల ప్రభుత్వం..!

### రైతు రుణమాఫీ చేసి మాట నిలుపుకున్నాం నేతలు

**నందిగామ డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణ మాఫీ చేసి మాట తప్పని, మడమ తిప్పని ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు కితాబిచ్చారు.సోమవారం నందిగామ మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 18 వేల కోట్లు రుణమాఫీ చేసిందని, సాంకేతిక లోపం వల్ల మిగిలిపోయిన రైతులకు కూడ మొన్న జరిగిన రైతు పండుగలోమరో 3 వేలకోట్లు రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా చరిత్రలో నిలిచ్చిందన్నారు. వరికి 500 బోనస్, రైతులకు అందుబాటులో మార్కెట్లను నెలకొల్పడం, కల్తీ విత్తనాలు అరికట్టడం, సమగ్ర, సహకార వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా భావించి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గం ప్రగతికి నాంది పలకడం గర్వకారణం అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ రాజగోపాల్ ,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ముకృష్ణ,దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల బాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, డైరెక్టర్ కే ,వెంకటరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, జాంగారి రాములు,సుమన్, నవపేట్ రవీందర్ గౌడ్, బొమ్మగళ్ళ నర్సింలు తదితరులు ఉన్నారు.

## మండలాలు చేశారు.. గాలికి వదిలేశారు

### పదేళ్లలో ఇదేనా బంగారు తెలంగాణ? ఎమ్మెల్యేశంకర్



తహసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ డిసెంబర్ 2 ప్రభాత వార్త** పరిపాలన సౌలభ్యం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం మండలాలను ఏర్పాటు చేయడం స్వాగతించిందే కాని ప్రజలకు, అధికారులకు మోలిక వసతులతో కూడిన మండల కార్యాలయ భవనాలు నిర్మించకపోవడం దుర్మార్గమని, పదేళ్ల అభివృద్ధి ఇదేనా? అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గత బిఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. నందిగామ మండల కేంద్రంలో సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తహసిల్దార్ రాజేష్ తో కలిసి తహసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం ముళ్ళచెట్లను, దుర్గంధపూరితమైన నిర్జన ప్రదేశంలోతిరిగి పరిశీలన చేశారు. ప్రజలకు ఉపయోగపడే భవన నిర్మాణం కోసం , శాశ్వత పనుల కోసం వెనకడుగువేసే ప్రసక్తే లేదన్నారు. అందరి సహకారంతో అన్ని ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణంతోపాటు నందిగామను నందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మాజీ ఎంపీటీసీ లు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమారస్వామిగౌడ్, సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్ ,జిల్లెల్ల బాల్ రెడ్డి, ఏఎంసిడైరెక్టర్ చాకలి నరసింహులు,పసుల బుచ్చయ్య, శ్రీకాంత్ గౌడ్, అబ్దుల్ గని, బొమ్మగల నర్సింలు, నవపేట్ రవీందర్ గౌడ్, బొమ్మగల్ల నరసింహులు, బుగ్గసాలయ్య, శివగళ్ళ సుమన్, బుగ్గశ్రవణ్, కాంట్రాక్టర్ బిక్షపతి తదితరులున్నారు.

### మాలల సింహ గర్జనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అభినందనలు తెలుపుతున్న మాలలు

**నందిగామ డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ వద్దు.. ఐక్యతే ముద్దు..ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపుమేరకు హాలో మాల.. చలో హైదరాబాద్ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన మాలల సింహగర్జన సభను కనీవిని ఎరుగనిరీతిలో జనసంద్రంలా వచ్చిసత్తా చాటి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ నందిగామ నాయకులు ఏకుల వెంకటయ్య, ప్రభయ్య, ధారలింగం, ఏకుల అంజయ్య లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పోరాట యోధుడు కెసిఆర్ : గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబరు 2 ప్రభాతవార్త:**

ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్వహించిన పోరాటయోధుడు.. మొదటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు ప్రజలకు సంక్షేమ పాలనను అందించిన మహానీయుడు.. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. సోమవారం గుమ్మడిదలలోని శ్రీవెంకటేశ్వర సినిమా థియేటర్లో కేసీఆర్ స్ఫూర్తి గా విడుదలైన కేసీఆర్(కేశవ చంద్రరమావత్) చిత్రాన్ని నియోజకవర్గ నాయకులతో కలిసి మూడు రోజుల ఉచిత ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలం ఉద్యమాన్ని సాగించి రాష్ట్ర ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి చావును సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం సాధించిన పోరాట యోధుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రాన్ని సాధించిన అనంతరం వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పాలనను అందించడమే గాక దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు భారీస్థాయిలో పెన్షన్, రూ. 5 మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ భవనాలు, ప్రకృతి వనాలు, బస్తీ దావఖానలు, పల్లె దావఖానలు.. ఇలా చెప్పు కుంటూపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజలకు అనేక రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. అలాంటి వ్యక్తి స్ఫూర్తిగా విడుదలైన కేసీఆర్ చిత్రాన్ని నియో జకవర్గ, మండల ప్రజలు, పార్టీ నాయకులు, కార్య కర్తలు, ఆయన అభిమానులు వీక్షించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్‌యాదవ్, కొలాన్ బాల్‌రెడ్డి, జిన్నారం వెంకటేశంగౌడ్, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, హనుమంత్ రెడ్డి,నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మొగులయ్య, దేవేం దర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తుపాకుల రాజు, రుక్మారెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, ఆంజనేయులుయాదవ్, సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వాసు దేవరెడ్డి, భాస్కర్, సూర్యనారాయణ, యాద గిరి పాల్గొన్నారు.

## సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పీసరి సురేందర్‌రెడ్డి



సురేందర్‌రెడ్డి(ఫైల్)

**షాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పీసరి సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్‌గా బోడ చిన్న జంగయ్య, కమిటీ సభ్యులుగా అక్తర్‌పాషా, గౌండ్ల నర్సింలు, అంగోతు లలిత, బాలకృష్ణారెడ్డి, పి.శ్రీనివా స్‌రెడ్డి, కావలి రమేష్, కొత్త జైపాల్‌రెడ్డి, బి.సత్యనారాయణలు నియమితు లయ్యారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామం హెలీప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని పూలబొకేతో స్వాగతం పలికిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్, అద నపు కలెక్టర్ నగేష్, సిద్దిపేట సీపీ అనురాధ, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ఎలక్షన్‌రెడ్డి, నర్సారెడ్డి, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాల ప్రజా ప్రతినిధులు.

## ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సోమవారం మెదక్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్ధతిలో పారా మెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లీనిక్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలనచేసి కలెక్టర్ రాహుల్‌రాజ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ను సూపరింటెం డెంట్ శివదయాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డీసీహెచ్ఎస్ సూపరింటెండెంట్ శివదయాల్, ప్రొఫెసర్ శాంత కుమారి, గైనకాలజిస్ట్ హెచ్‌వోడీ శాంతకుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణిపద్మజ, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి డిఆర్‌వో భుజంగరావు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌వో భుజంగరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జడ్పీ సీఈవో ఎల్లయ్యతో కలిసి ప్రజల నుండి పింఛన్-04, ధరణి-37, ఇందిరమ్మ ఇళ్లు-02, ఇతర సమస్యలు -29 మొత్తం 72 దరఖాస్తులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా డీఆర్‌వో భుజరంగరావు మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని అంశాలను క్షుణ్ణంగా వివరించి ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రజల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వర పరిష్కారానికి సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో వంటలు చేయాలి : డిఇవో

**కొండపాక, డిసెంబరు 2, ప్రభాతవార్త :** భోజనం వండే ముందు ప్రతిరోజు కిచెన్ షెడ్, పరిసరాల శుభ్రం చేయాలని డిఈఒ ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్వహించిన సమావేశంలో సూచించారు. సోమవారం మండల కేంద్రం లో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శుచి, శుభ్రత పాటిస్తూ ప్రభుత్వం సూచించిన వంటల మెనును పాటించా లన్నారు. ప్రతిరోజు భోజనం వండే ముందు కిచెన్ షెడ్, పరిసరాలను శుభ్రం చేయాలని, వంట పాత్రాలను వేడి నీటితో ప్రతిరోజు కడగాలని సూచించారు. కడిగేముందు పురుగులు, నాణ్యతలేని బియ్యం వాడకూడ దని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాలకు కొత్త పాత్రాలను సర ఫరా చేస్తుందని, బిల్లులను ఇప్పటికే చెల్లించడం జరిగిదని వివరించారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన కమిటీని వేయాలని, మండలంలో టాస్క్‌పోర్స్ కమిటీనివేయడం జరుగుతుందని అ కమిటీలో తహసీల్దార్, ఎంపిడిఒ, ఎంఈఒ, స్థానిక డాక్టర్ సభ్యులుగా ఉంటారన్నారు.

### ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్‌ను సిద్దిపేటకు పంపించాలి : మాల మాహనాడు నాయకులు


**కొండపాక, డిసెంబరు 2, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ శమీవ్ అక్తార్‌ను సిద్దిపేటకు వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కోదాది శ్రీనివాస్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య, కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగరావు తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేటలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో విచారణ కోసం వచ్చే కమిటీ చైర్మన్‌కు వినతిపత్రాలు ఇవ్వడానికి ఉమ్మడిజిల్లా మాలలు, మాదిగలు, ఉపకులాలు సంగారెడ్డికి రావాలని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. సిద్దిపేట పట్టణానికి 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డి మాల, మాదిగ కులం, వారి ఉప కులాలు అంత దూరం రావాలని చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంగా ఏర్పడి 6 సంవత్సరాలు గడిచిపోతుందన్నారు. జిల్లా కేంద్రంగానే ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ సిద్దిపేటకు వచ్చి విచారించడం, వినతిపత్రాలు తీసుకోవడం జరగాలని కోరారు. నిరుపేదలైన దళితులు 140 కిలో మిటర్ల దూరం ప్రయాణించడానికి ఎంతో ఖర్చు అవుతుందని వారు అవేదన వ్యకం చేశారు. దళిత కులాలను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని కమిషన్ చైర్మన్‌ను సిద్దిపేటకు వచ్చేలా చూడాలని కోరారు.

### కాద్లూర్‌లో 11 నుంచి శ్రీమల్లికార్జున స్వామి జాతర

**టేక్మాల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** మండలపరిధిలోని కాద్లూర్ గ్రామంలో డిసెంబర్ 11 నుంచి శ్రీమల్లికార్జునస్వామి జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 11వ తేదీన బోనాలు, 12న బండ్లు, 13న కుస్తీ పోటీలు, 14న రథోత్సవం, ఒగ్గు కథలు, 15 పాషి బండ్ల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**నారాయణఖేడ్, డిసెంబరు 2 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జూకల్ శివారులోగల బీసీ గురుకుల పాఠశాలను సందర్శించడానికి వెళితే పోలీ సులు అరెస్టుచేయడం సబబుకాదని మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణ ఖేడ్ మండలం జూకల్ శివారులోని బీసీ గురుకుల పాఠశాలను సందర్శించడానికి వెళితే పోలీసులు అడ్డు కోవడం ఎంతవరకు సరైందని ఆయన మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ 1000 గురుకుల పాఠశాలను ప్రారం భించారని విద్యార్థులకు పది సంవత్సరాలకాలంలో నాణ్యమైన విద్య, భోజనం అందించడమే కాకుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా గురుకులాలను నిర్మించకపోగా గురుకుల వ్యవస్థను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. పాఠశాలను సందర్శించేందుకు వెళ్లగా మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌ను తరలించడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందం నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, విఠల్ రావు, మున్సిపల్ మాజీ సర్పంచ్ నజీబ్, మాజీ వైస్‌చైర్మన్ పరశురాం పేర్కొన్నారు.



## మొక్కల పెంపకంపై అవగాహన

**తలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఈరోజు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ట్రి)గౌతమ్ మరియు ప్లాంటేషన్ సూపర్వైజర్ రాంచెంద్రయ్య గారు తలకొండపల్లి గ్రామ పంచాయతీ నర్సరీ లో 2025 ✓2026 సం మనకు సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీ లో మొక్కలు పెంచే విధానం మీద పంచాయతీ కార్యదర్శులు లకు మరియు, రఘు, ఏపీఒ ,ఈసీ టెక్నీకల్ అసిస్టెంట్లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఈ రోజు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఇట్టి ట్రైనింగ్ లో భాగంగా నర్సరీ లో మొక్కల పెంచే విధానం గురించి చెప్పడం జరిగింది 1)నర్సరీల లో బ్యాగ్ లో మట్టి నింపే విధానం 2)కన్వర్సన్( చిన్న మొక్కలను తీసి పెద్ద బ్యాగ్ లో పెట్టె విధానం 3)ప్రమీరీ బెడ్స్ చేసే విధానం మొక్కలను చిన్న పిల్లల లాగా పెంచి వాటిని రక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ చర్యలు తీసుకోవాలి వారు ఆదేశించడం జరిగింది

### మృతుల కుటుంబాలకు పరామర్శ



**తలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** మృతిచెందిన కుటుంబాలను బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ పరామర్శిం చారు. చంద్రధన గ్రామానికి చెందిన నిధురం యాదయ్య కుమారుడు చరణ్ నిన్న ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు మృతదేహానికి పూలమాల వేసి చరణ్ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థించారు.వెల్జాల్ గ్రామానికి చెందిన గౌస్ అనారోగ్యంతో మృతిచెందాడు గౌస్ మృతదేహానికి పూలమాల వేసి ఆయన మృతికి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిం చారు.వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలు నిర్వీర్యం

### అధ్వానంగా తయారైన గురుకుల హాస్టళ్లు

### -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 2 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం అవుతున్న విద్యా వ్యవస్థను గాలికి వదిలేయడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్‌వి గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోని పలు హాస్టళ్ళను రాష్ట్ర బిఆర్ఎస్‌వి నాయకులు, స్థానిక నాయకులతో కలిసి సందర్శించి హాస్టళ్ళలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ హాస్టళ్ళలో విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించడంలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, చలికాలం వచ్చినా ఇప్పటి వరకు విద్యార్థులకు బెడ్‌షీట్లు ఇవ్వలేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి యూనిఫామ్స్, షూస్ ఇవ్వకుండా కనీసం కాస్మోటిక్ చార్జీలను అందించక నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారని, పేద విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రి పాలు అయ్యేలా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వెయ్యికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రుల్లో చేరారని, 45 మంది మరణించడం బాధాకరమన్నారు. కెసిఆర్ గురుకులాలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలను కల్పించి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దారని, రేవంత్‌రెడ్డి సర్కార్‌లో గురుకులాలు అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడిగా భావించాలని, గురుకులాలను నడప డం గురుతర బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, జింకాల పర్వతాలు, జంగిడి కమలాకర్, నాయకులు నూనె కుమార్‌యాదవ్, నవాజ్‌మీరా, రమేష్‌గౌడ్, బండి శ్రీకాంత్, ప్రవీణ్, నవాజ్, పంగా మోహన్‌బాబు, ఆకుల సతీష్, నిజామొద్దీన్, మిట్టు, రాము, సాయితేజ, బీరప్ప, రాజు, షాదుల్, సాయి మహేష్, భాస్కర్, కనకరాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థినులకు తీవ్ర గాయాలు



మెదక్ బొడ్మట్ పల్లి రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

**పాపన్నపేట, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

ఆర్టీసి బస్సు ఢీకొని ఇద్దరు కాలేజీ విద్యార్థిను లకు తీవ్ర గాయాలైన సంఘటన పాపన్నపేట మండలం నార్సింగి వద్ద సోమవారం జరిగింది. దీంతో ఆర్టీసి డీఎం తీరును నిరసిస్తు పాపన్నపేట వద్ద కాలేజీ విద్యార్థులు మెదక్‌బోడ్మట్పల్లి రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. వర్షంలోనూ కదలకుండా గంటపాటు ఆందోళన కొనసాగించారు.దీంతో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. పాపన్నపేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం...నార్సింగి గ్రామానికి చెందిన ఆఖిల, విజయ పాపన్నపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్స రం చదువుతున్నారు. కాలేజీకి వచ్చేందుకు నార్సింగి బస్‌స్టాప్ వద్ద తోటి విద్యార్థులతో కలిసి నిల్చున్నారు.ఆదే సమయంలో బొడ్మట్పల్లి నుండి మెదక్ వెళుతున్న మెదక్ డిపో బస్సు వీరిని ఢీకొట్టింది. అఖిల కాలుపై నుండి టైరు వెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జయింది. విజయకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు ఫోన్‌చేసి, మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సివల్ నర్సింలు, లెక్చరర్లు శ్రీనివాస్, ప్రవీణ్, ఇంటర్ డిఐఈఓ మాధవి హాస్పిటల్‌కు వెళ్లారు. ఆఖిల పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి విషయం తీసు కెళ్లారు. వారు వెంటనే ఆమెను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పాపన్నపేట ఏఎస్ఐ నంగన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి...**

ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చర్య తీసు కోవాలని, కాలేజీ, పాఠశాల సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని, తీసుకొవాలని, కాలేజి, పాఠ శాల సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని కోరేందుకు పాపన్నపేట, టేక్మాల్ మండల ఏబివిపి కన్వీనర్లు ప్రవీణ్, మురళి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉదయ్, నగరకార్యదర్శి అనీల్ తదితరులు మెదక్ ఆర్టీసి డిపో మేనేజర్ సురేఖ వద్దకు వెళ్లగా కనీసం ఆపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో వారంతా పాపన్నపేటకు వచ్చి, కాలేజి విద్యార్థులతో కలసి,రోడ్డుపై ఆందోళనకు దిగారు. వర్షంలోనూ తడుస్తు, గంట సేపు ఆందోళన కొనసాగించారు. మెదక్ డీఎం, జిల్లా అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాపన్నపేట పోలీసులు సముదాయించినా విన లేదు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బస్సుల సంఖ్య పెంచా లని, బాధ్యులైన డ్రైవర్‌పై తగిన చర్య తీసుకోవా లని డిమాండ్ చేశారు. చివరకు ప్రిన్సివల్ నర్సింలు వచ్చి విద్యార్థులను నముదాయించి, జిల్లా అధికారుల తో మాట్లాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేయి స్తామని, హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



### ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల సమీక్ష

**యాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** మండల అధికారులు సమన్వయం తో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరతో పాటువిద్యార్థుల మధ్యాహ్న భోజన వసతి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య తెలుసుకొని పరిష్కరించాలని, మహిళ సమేఖ్యలో జరిగిన అవకతవకలపై ఏపీఎంను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో మహిళలకు అపోహాలు తొలగించాలని, ప్రతి గ్రామ రికార్డు లు మరో మారు పరిశీలించాలని తెలిపారు. ఉపాధి హామీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని, వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, వ్యవసాయ అధికారి రఘునాథ్ రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఫోటో 1 మండల సమీక్ష సమావేశం ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు అధికారులు

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

### రూరల్ సీఐ నరసయ్య

**కొందుర్గు, డిసెంబర్ 2, (ప్రభాత వార్త ):** అన్ని మతాల ప్రార్ధన మందిరాలలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని షాద్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సయ్య మండల ప్రజలకు సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాల ఆవశ్యకత పై ఎస్సై జే.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు రూరల్ సీఐ నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీసీ కెమెరాల వలన దొంగతనాలు, మతపరమైన ఘటనలు జరగకుండా తోడ్పడుతాయన్నారు. మండల పరిధిలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన మందిరాలతోపాటు వ్యాపార సంస్థలు, పరిశ్రమల వద్ద నిర్వాహకులు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, దేవాలయ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కే శ్రీశైలం తోపాటు వివిధ పార్టీల నాయకులు, షకూర్, లక్ష్మయ్య గౌడ్, కొయ్యాల నరసింహులు, షర్బుద్దిన్, గోపాల్, బోయ నర్సింలు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాను అభివృద్ధి చేయాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

**గజ్వేల్, డిసెంబరు 2 (ప్రభాతవార్త):**

సిద్దిపేట జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయా లని, భూ నిర్వాసితులు అందరికీ ప్యాకేజీలు వెం టనే ఇవ్వాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా సిపిఎం మహాసభ ల్లో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, చేర్యాల ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభి వృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిం చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల భూమిని సేక రించడం జరిగిందని, కానీ భూ నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీలు ఇవ్వలేదని, మూడు నాలుగు సంవత్సరాలు గడిచినా ప్రజలందరూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైనా సమస్యల పరిష్కారం చేయాలన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికు లకు కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని, ఉద్యోగ భద్రతలేదని, వేలాది మంది కార్మి కులు ఉన్నా ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ లేవని అన్నారు. బిడి, హమాలీ, భవన నిర్మాణ, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు భద్రత లేదని, సమగ్ర భీమా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ, మున్సిపల, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజ నం, విద్యుత్ రంగాల సమస్యలు పరిష్కరించా లని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయా లని అన్నారు. కార్మికులు, రైతాంగం, ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు లో ఉద్యమాలు తీవ్రతరం చేయాలని పిలుపుని చ్చారు. సిపిఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని జయప్రదం చేయా లని జిల్లా నుండి భారీ సమీకరణ చేసి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు, జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, శశిధర్, గోపాలస్వామి, ఎల్లయ్య, భాస్కర్, సత్తి రెడ్డి, బండ స్వామి, రంగారెడ్డి పాల్గొన్నారు.

## గీతం స్కాలర్ మంగపతికి డాక్టరేట్

**పటాన్‌చెరు, డిసెంబరు 2,ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంగపతి నేరుకొండ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. వివిధ రకాల మెట్రిక్ స్పేస్‌లలో అప్లికేషన్‌తో స్థిర పాయింట్ సొల్యూషన్స్‌పై ఒక అధ్యయనం అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహి స్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ విషయాన్ని వెల్లడించారు. మంగపతి పరిశోధన గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితంలో గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్న స్థిరపాయింట్ సిద్ధాంతం కీలకమైన రంగాన్ని పరిశీలించిందని పేర్కొన్నారు. ఆయన విస్తృత శోధన స్థిరపాయింట్ పరిష్కాలను నిర్ణ యించడానికి వినూత్న పద్ధతులను పరిచయం చేసిందని, విభిన్న మెట్రిక్ ప్రదేశాలలో వాటి వినియోగాన్ని అన్వేషించిందని తెలిపారు.ఈ సిద్ధాంత వ్యాసం, స్థిరపాయింట్ సొల్యూషన్స్‌పై అవగాహన పెంచడమే కాకుండా వాస్తవప్రపంచ సమస్యలకు వర్తించే ఆచరణాత్మక అంతర్దృష్టులను కూడా అందిస్తుందోన్నారు. ఇది సమగ్ర సమీకరణాలు, హోమోటోపీ సమస్యలతో సహా స్థిరపాయింట్ సిద్ధాంతం యొక్క అనువర్తనాలను పరిష్కరించడానికి ఒక నూతన విధానాన్ని అందిస్తుందని తెలిపారు. సవివరణాత్మక ఉదాహ రణ ద్వారా మంగపతి తన కొత్త పద్ధతుల యొక్క ప్రామాణికత, ఉపయో గాన్ని చూపడంతోపాటు స్థిర పాయింట్ పరిష్కారాల సంక్లిష్టత, వినియో గానికి గణనీయంగా తోడ్పడినట్టు వివరించారు.మంగపతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరా బాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శనలు

**మనూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్రజా పాలన విజయోత్సవాలు 2024 అనే కార్యక్రమంపై కళ ప్రదన్శనలు నిర్వహించారు. సోమవారం మనూరు మండల పరిధిలోని మనూరు, పుల్‌కుర్తి, బెల్లాపూర్, బాదల్ గాద్, మాయికోడు తదితర గ్రామాల్లో ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీలపైన ప్రభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలపై కళాయాత్ర రూపంలో ప్రజలకు కళా ప్రద ర్శనాల ద్వారా అవగాహన కల్పించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరు, జిల్లా పౌర సరఫరాల సంబంధాల శాఖ అధికారి డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలం గాణ సాంస్కృతిక టీం కళాకరుల ఆధ్వర్యంలో కళాప్రదన్శనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల శేఖర్‌గౌడ్, టీం లీడర్, నేనవత్ మదన్ సింగ్, నేనవత్ రవీందర్, దరావత్ రాజు, చామంతి ఆగమయ్య, మామిడి సాయిలు, నల్లవాగులా శశిప్రియా, నరిగే స్వప్న, కళాకారులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడివో

**చిన్నశంకరంపేట, డిసెంబరు 2,ప్రభాతవార్త:** ప్రభుత్వం తర్వలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలన పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చందంపేట,రుద్రారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. కేంద్రాల వివరాల నమోదు అనంతరం జిల్లా అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన వివరించారు. ఆయన వెంట ఎంపీవో గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మట్టినిపరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 02,**(ప్రభాతవార్త): నర్సరీ నిర్వహానలో నాణ్యత ప్రమానాలు పాటించాలని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ముష్టపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉపాధిహామీ నర్సరీన్ని ఆయన పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంచేందుకు సేకరించిన ఎర్రమట్టిని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం పనులు చేయాలని ఆయన సూచించారు. ఎర్రమట్టి, ఎరువు, రేగడిమట్టి సేకరించి అన్నింటిని మిశ్రమం చేసి ప్యాకెట్లలో నింపాలని ఆయన తెలిపారు. అప్పుడే మొక్కలు ఏపుగా పెరిగే అవకాశం ఉంటుందని ఆయన పెర్కొన్నారు.

## మధ్యాహ్నం భోజనం నాణ్యత పరిశీలించిన గ్రామస్తులు



బింరాస్ పేటలో మధ్యాహ్న భోజనము పరిశీలిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:** మండల పరిధిలో ని కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు బడి పిల్లలతో కలిసి భోజనం చేసి మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి మెస్ చార్జీలు పెంచిన కారణంగా పాఠశాలల్లోభోజన నాణ్యత మెరుగుపడిందని అభిప్రాయ పడ్డారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లను నియమించడం ద్వారా పాఠశాల పరిసరాలు చాలా పరిశుభ్రంగా మారి నాణ్యమైన ఆహారం తీసుకుంటూ పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకోగలుగుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచులు భీమ్రావు ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి, యువజన సంఘాల అధ్యక్షులు బాలరాజు చందు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి శిరీష పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు తగదు : రాష్ట్ర కార్యదర్శి జంగయ్య




బిఆర్ఎస్ పార్టీ నాయకులను చెన్‌గోముల్ పోలీసులు అరెస్టు చేసిన దృశ్యం

**పూడూరు, డిసెంబర్2, ప్రభాతవార్త:** అక్రమఅరెస్టులు తగదని బిఆర్ఎస్‌పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి జంగయ్య పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలను పార్టీ పూడూరు గ్రామ కమిటి అధ్యక్షుడు రాంచెంద్రయ్యతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందజేసే భోజనవసతిని తెలుసుకునేందుకు వెళుతున్న తమను చెన్‌గోముల్ పోలీసులు అరెస్టుచేయడం ఎంతవరకు సమంజస మని నిలదీశారు. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యత లోపించిన భోజనాలు అందజేయడంవల్ల ఈ మధ్యకాలంలో పలువురు విద్యార్థులు అస్వస్తతకు గురవుతున్నారని వివరించారు. తమ పార్టీ ఆదేశాలమేరకు పూడూరులోని కెజిబివిని సందర్శించేందుకు వెళ్లామని తెలిపారు. ఇలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు కొనసాగిస్తే భవిష్యత్తులో తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**షాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటిల పేరుతో 420హామీలు ఇచ్చిందని బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆరు గ్యారంటిల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటూ రైతులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో పీఎం నరేంద్రమోడీ సహకారం వల్ల మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ చేసిందేమిలేదన్నారు. ప్రభుత్వాలు మారిన ఇక్కడ పాలన మాత్రం ఇక్కటేనని, అభివృద్ధిపై కాకుండా దోచుకోవడంపైన మాత్రమే దృష్టి పెట్టారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, రాము, మహేందర్, మాణెయ్య, గోపాల్, సతీష్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, మహేష్, నారాయణ, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న దృశ్యం.

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ చేతుల మీదుగా ఆరు మందికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నేతలు అగ్గనూరు బస్వం, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సర్వర్ పాష, రఘు నాయక్, పెంటయ్య, మనీష్, షర్ఫోద్దిన్, ఫయాజ్, మన్నె రవి, నీరటి వాసు, రాజమోని రాజు, గుగ్గిళ్ల రవి, రాజమోని జగదీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎం విత్తనాలను ప్రవేశపెట్టకుండా పార్లమెంట్ తీర్మాణం చేయాలి



మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజేందర్‌గౌడ్

**షాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** :జీఎం విత్తనాలను భారతదేశంలో ప్రవేశపెట్టకుండా పార్లమెంట్‌లో తీర్మాణం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్‌లో సంఘం సభ్యులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....విత్తనాల జెనెటికల్ మోడిఫికేషన్ వల్ల అనేక దుష్పరిణామాలు వస్తున్నట్లు ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. దేశంలో బీటీవన్, బీటీ టూ, బీటీ త్రీ, బీటీ ఫోర్, బీటీ ఫైప్ పత్తి విత్తనాల వల్ల ఆనారోగ్యానికి గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. బీటీ పత్తి విత్తన సాగులో గ్లైపోసెట్ కలుపు మందు వాడుతున్నారని, గ్లైపోసెట్ క్యాన్సర్‌కు దారితీస్తున్నట్లు అనేక పరిశోధనలు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. వంకాయ, ఆవాలు లాంటి విత్తనాల్లో జీఎం ప్రవేశపెట్టి అధిక దిగుబడిని సాధించవచ్చునని విదేశీ కంపెనీలు నమ్మ పలుకుతున్నాయన్నారు. జినెటికల్ మార్పింగ్ జరిగిన విత్తనాలతో వండిన పంటలను మాంసహారమా, శాఖహారమా ఇప్పటికి తేల్చలేదన్నారు. విత్తనాల ప్రవేశాన్ని ఆపేందుకు ఇప్పటికే అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు అందజేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా సహాయకార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి, సహాయకార్యదర్శి చంద్రయ్యగౌడ్, కార్యదర్శి సభ్యులు వీరేశం, శ్రీశైలం నర్సింలు, రైతులు మల్లారెడ్డి, శ్రీనివాస్, శంకర్ ఉన్నారు.

# రహదారి పనులు చేసేందుకు ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదు

–చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో సిఐ శ్రీధర్‌భూపాల్‌కు పిర్యాదు చేస్తున్న చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**చేవెళ్ళ, డిసెంబరు 2, ప్రభాతవార్త** : చేవెళ్ల మండల కేంద్రం మీదుగా వెళ్తున్న హైదరాబాద్ బీజాపూర్ జాతీయరహదారి పనులు చేసేందుకు ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదని చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగెందుకు కారణం ప్రభుత్వ నిర్లక్షమేనని, ప్రభుత్వంపై క్రిమినల్ కెసులను నమోదు చేయాలని సోమవారం చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్‌కు చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిర్యాదు చేశారు. రోడ్డు ప్రదానం జరిగిన తీరును పరిశిళించి చేవెళ్ల పోలీస్ స్టెషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళను కలిసి రోడ్డు విస్తరణ పనులపై అరా తీశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం కా వస్తున్నబీజాపూర్ జాతీయ రహదారిపనులకోసం మాట్లాడటం లేద న్నారు. ప్రతి నిత్యం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ వందలాది మంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. గ్రీన్ ట్రిబునల్‌తో స్థానిక ప్రజ లందరం కొట్లాడెందుకు సిద్దంగా ఉన్నామని, రోడ్డుపనులు వెంటనే ప్రారంభించాలన్నారు. రోడ్డు పనులుమొదలు పెట్టకుంటే పెద్దఎత్తున అందోళన చేస్తామన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ పి.క్రిష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి దేశమోళ్ల అంజనేయులు, మండలపార్టీఅధ్యక్షుడు పెద్దోళ్లప్రభాకర్, మాజీసర్పంచ్‌మోహన్‌రెడ్డి, మండలంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న వితరణ



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతీ అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు శ్రీ వినాయక ఇండియన్ గ్యాస్ భీమిడి అశోక్ కుమార్ రెడ్డి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాత కుటుంబ సభ్యులు శ్రేయాస్ రెడ్డి, భవనం పూర్ణచందర్, ప్రహ్లాద్ రెడ్డి, వీరారెడ్డి, విజయసేనా రెడ్డి, శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, చింటు, మల్చలం మురళీ, పట్వారి శ్రావణ్, ఆకుల శ్రీను, గుడ్డు యాదవ్, శివ, శక్తి, గోపి, ఆత్యం మల్లేష్, రాకేష్, పాండు, గడ్డమీది జంగయ్య, తదితరులు పాల్గొన్నారు. స్వాములకు మాల ధారణ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టారు. గురుస్వామి శ్రీ గిరీష్ నాయక్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించిన జగదీష్, భరత్‌కుమార్, అరుణ్, అభిలాష్, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు శబరిమలకు ప్రయాణమయ్యారు.

## ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘుకు సన్మానం




ఎస్ఐ రఘును సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ పట్టణంలోని యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీ కోచ్ గిరి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును ముదిరాజ్ సంఘం నాయకులు, క్రీడాకారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడితే తామనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని రఘు నిరూపించాడని అన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించిన రఘును, కోచ్ గిరిని వారు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు అంచె రాములు, బాల్‌రాజ్, చెట్ల వెంకటేష్, శ్రీధర్ వర్మ, మన్నె రవి, మంగ మధు, హరీష్, మల్లేష్, కిరణ్, అనిల్, శ్రావణ్, సురేష్, సతీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌కు బాసటగా నిలుస్తాం

బీఏఎం కళాశాల సీనియర్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజు



ఎమ్మెల్యే శంకర్‌కు చెక్కును అందజేస్తున్న లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజు

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త)** : పేద విద్యార్థుల విద్య కోసం భగీరథ ప్రయత్నం చేస్తూ, విద్యను యజ్ఞంలా చేపట్టిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బాసటగా నిలుస్తామని స్థానిక బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలభవన నిర్మాణానికి ఒక లక్ష రూపాయల చెక్కును నాగరాజు ఎమ్మెల్యే శంకర్‌కు అందజేశారు. ఒక గొప్ప పనిలో తానుకూడా భాగస్వామిని అవ్వడం ఆనందంగా ఉందని నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజును అభినందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ త పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మెరిసిన నేనావత్ అర్జున్




విజేతలతో కోచ్ పాండు నాయక్

**షాద్‌నగర్, డిసెంబరు 02 (ప్రభాతవార్త)** : మంచిర్యాల జిల్లాలో ఇటీవల జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లోభాగంగా నిర్వహించిన లాంగ్‌జంప్‌లో షాద్‌నగర్‌కు చెందిన నేనావత్ అర్జున్ బంగారు పతకాన్నిసాధించాడు. అండర్12 బాలుర విభాగంలో మరో బాలుడులాంగ్ జంప్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. జహంగీర్‌పీర్ దర్గాలోని ఈనాడు కేంద్రానికి చెందిన లక్ష్య అథ్లెట్‌నుండి తర్ఫీదు పొందిన నేనావత్ అర్జున్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం పట్ల పలువురు అభినందించారు. లక్ష్య అథ్లెట్ కోచ్, జాతీయ పతాక విజేత పాండు నాయక్ విద్యార్థులు అందరికీ ఇచ్చిన ఉచిత శిక్షణలో అర్జున్ రాటుదేలాడు.

# అమరుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండ

తెలంగాణ అమరుల త్యాగం వృధా కాలేదు
రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి



ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మొయినాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త** : తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ చేప్పటిన దీక్షా దివాస్ కార్యాక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన కుటుంబాలకు ఘణంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సన్మానించారు, సోమవారం మొయినాబాద్ మండల కేంద్రంలో దీక్షా దివస్ కార్యాక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, దీక్షాదివస్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులుభాసిన అమరుల కుటుంబాలకు ఘనంగా సన్మానించి, వారికి ఆర్దికంగా సాయం చేశారు, ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరుల త్యాగఫలం వృదా కాలేదన్నారు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలు ఎలాంటి కష్టమొచ్చినా వేదన చెందకూడదని, మీకు బిఆర్ఎస్ పార్టీ అన్ని విదాల అండగా ఉంటుందన్నారు, 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అమరుల త్యాగంతోనే సాధ్యమైందన్నారు, దీక్షాదివాస్ కార్యాక్రమం ఎంతో గొప్పదని నాటి తెలంగాణ పోరాటాన్ని గుర్తుచేస్తుందన్నారు, నాడు తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఒక దాటిమీదకు తీసుకొచ్చిన మాజి ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కూడ తెలంగాణ ప్రజలు మర్చిపోరన్నారు, కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు, నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం పోరాట సమయంలో కాలయాపన చేయడంతో ఎంతో మంది రైతులు, విద్యార్దులు ఆత్మబలిదానాలలు చేసుకున్నారని ఆ పాపం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో సీనియర్ నాయకులు కొత్త నర్సింహరెడ్డి, ఎం.ఎ రహుఫ్, సుధాకర్ యాదవ్, జగన్మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి, అంజయ్య గౌడ్, మాణిక్‌రెడ్డి, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్, షాబాద్ రాజు, కాజ్‌కుమార్, సలీమ్, ఆసీఫ్, రవి, గురుముర్తి చిన్న, ఖయ్యూం, ఆజాద్ షరీఫ్, తధితరులు పాల్గొన్నారు,

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతిక్రీడల్లోను పాల్గొనాలి

–తోల్‌కట్ట పాఠశాల ఉపాధ్యాయురాలు సక్కుబాయి



విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున ఉపాధ్యాయురాలు సక్కుబాయి

**చేవెళ్ళ, డిసెంబరు 2, ప్రభాతవార్త** : గ్రామీణ ప్రాంత విద్యార్దులు ప్రతి క్రీడల్లోను పాల్గొని తమ నైనుణ్యతను ప్రధర్శించాలని తోల్‌కట్ట మల్లవరపు సీతమ్మ మెమోరియల్ జడ్‌పి పాఠశాల ఉపాధ్యాయురాలు సక్కుబాయి సూచించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం తోలకట్ట పాఠశాలలో విద్యార్దులకు క్రీడా పోటీలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తోల్‌కట్ట పాఠశాల ఉపాధ్యాయురాలు సక్కుబాయి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్నందున విధ్యాశాఖ అద్వర్యంలో వివిధ అంశాలతో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 9వతేది వరకు ప్రతి రోజు వివిధ అంశాలపై విద్యార్దులతో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రవీందర్, విఠల్, అమృత, విజయలక్ష్మీ పాల్గోన్నారు

## చేవెళ్ల ఎక్సైజ్ అధికారుల మాముళ్ల మత్తు



చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్

**చేవెళ్ళ, డిసెంబరు 2, ప్రభాతవార్త** : చేవెళ్ల ఎక్సైజ్ అధికారులు మాముళ్లు తీసుకుంటున్నట్లు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మాముళ్ల రూపంలో ప్రతి నెల అధికారులు పెద్ద మొత్తంలో దండుకుంటున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మద్యం కల్తీ చేసుకున్నా..ఫర్వాలేదు..కల్లును కల్తీచేసి విక్రయించిన సరే కాని మాకు మాత్రం మాముళ్లు ఇస్తేచాలు అన్నట్లుగా అబ్కారీ అధికారులు మాముళ్ల కోసమే పని చేస్తున్నట్లు గుసగుసలు గుప్పుమంటున్నాయి. చేవెళ్లఎక్సైజ్ పరిధిలోని మద్యం వ్యాపారులందరు సిండికెట్‌గా మారి సదరు అధికారులకు ముడుపులు అందజేస్తున్నట్లు తెలిసింది. మద్యం వ్యాపారస్తులకు అబ్కారి అదికారులు చేయూత నివ్వడంతో మూడు క్వార్టర్లు.. ఆరు పుల్లులుగా మద్యం వ్యాపారం యధేచ్చగా సాగుతుందన్న వదంతులు వినిపిస్తున్నాయి. ఇది అదునుగా బావించిన మద్యం వ్యాపారస్తులు పల్లెల్లో కూడ బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. అక్రమాన్ని నిరోదించాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లోని మద్యం వ్యాపారుల నుండి నెల నెల మాముళ్లు తీసుకుంటు బెల్టు షాపులకు అండదండలను చేవెళ్ల ఎక్సైజ్ అధికారులు అందజేస్తున్నట్టు ప్రజలు విమర్శిస్తున్నారు. బెల్లు షాపులను నిరోదించాల్సినఅధికారులే బెల్ట్‌షాపులు నిర్వహించేందుకు మద్యం వ్యాపారస్తులకు సహకరించడంపై జనం మండిపడుతున్నారు. చేవెళ్ల ఎక్సైజ్ అధికారులకు పట్టిన మత్తును జిల్లా స్థాయి అధికారులు వదిలించాలని పలువురు కోరుతున్నారు.

## మాజీ ఎంపిపిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబర్ 2,( ప్రభాతవార్త):** తలకొండపల్లి మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తండ్రి తిరుమణి వెంకటయ్య గౌడ్(92), ఆదివారం రాత్రి మృతి చెందాడు. గత 20 రోజుల క్రితం అనారోగ్యానికి గురైన వెంకటయ్యను హైదరాబాదులోని నైటింగేల్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరుపుతుండగా ఆదివారం రాత్రి 11 గంటలకు తుది శ్వాస విడిచాడు. సోమవారంనాడు వారి స్వగృహం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలోమృతుని అంత్యక్రియలు నిర్వహించడంతో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పాల్గొని నివాళులర్పించారు. వెంకటయ్యమృతిచెందడం వారికుటుంబానికి తీరనిలోటని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియలకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ సర్పంచులు వరలక్ష్మి రాజేంద్రరెడ్డి పెరుమాల లలిత జోతయ్య, శంకర్ నాయక్, యాదయ్య, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు దరువుల శంకర్, జర్నలిస్టులు వెంకటరెడ్డి, తిరుపతి, చంద్రకుమార్, శ్రీను తో పాటు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ద్యార్థినులతో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభారాణి

**కీసర, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రూ శోభారాణి తెలిపారు. నాగారంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను సోమవారం ఆమె మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులను ఆమె అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏలాంటి సమస్యలు ఉన్నా అధికారులకు తెలియజేయాలని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట నాగారం మున్సిపల్ వైఎస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పంగ హరిబాబు, వెంకట్‌రెడ్డి, అన్నం రాజ్ సురేశ్, ముక్క శ్రీనివాస్‌యాదవ్, సత్యంసాగర్, శ్రీనివాస్ మేత ఉన్నారు.

## గుండెపోటుతో అటెండర్ మృతి

**దోమ, డిసెంబర్ 2 ప్రభాతవార్త** : గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన దోమమండలములో జరిగింది. కుల్కచర్ల మండలము పుట్టపహాడ్ గ్రామానికి చెందిన లింగయ్య (52) దోమమండలంలోని తహాసిల్‌దార్ కార్యాలయములో అటెండర్‌గా విదులు నిర్వ హిస్తున్నాడు. ఆదివారం నాడు కార్యాలయమునకు సెలవు కావడంతో తన స్వంత గ్రామములో ఉన్నాడు. ఆదివారంనాడు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు గురై మృతిచెందాడు. విషయము తెలుసుకున్న దోమ తహాసిల్‌దార్ పురుషోత్తం, డిప్యూటి తహాసిల్‌దార్ నర్సిములు, ఆర్ఐ సుదర్శన్, కార్యాలయసిబ్బంది వెళ్ళి మృతుని కుటుంబాన్ని పరమార్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకుప్రభుత్వ సహాయంగా 20 వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఉద్యోగంలో ఇంకాఎనిమిది సంవత్సరాలు ఉండగానే మృతి చెందడముతో రెవెన్యూ సిబ్బంది సంతాపం తెలిపారు.